బీసీలు ఐక్యంగా ముందుకు కదలాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం దుర్మార్గమని నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి అన్నారు. గురువారం కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ నందు 9వ రోజు స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడును అరెస్టు చేయటంపై టిడిపి ఇన్చార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బీసీల రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసిందని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఇదేవిధంగా కొనసాగితే రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అనేది ఉండదని ఇటువంటి ముఖ్యమంత్రిని మనం ఎన్నడూ చూడలేదని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

పాలవెల్లువ లబ్ధిదారులకు రుణాలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : జగనన్న పాలవెల్లువలో పాలుపోసే లబ్ధిదారులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని డిఆర్డీఏ ఐకెపి ఏపీఎం నూనె. వెంకటయ్య అన్నారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులోని సచివాల యం-1లో జగనన్న పాలవెల్లువ పై సమావేశం గురువారం జరిగింది. ఏపీఎం వెంకటయ్య మాట్లాడుతూ పాడిగేదెలు ఉన్నవారు పాలను అమూల్ సంస్థకు పోయాలన్నారు. ఎర్రగొండపాలెం సొసైటీ బ్యాంక్ నుండి 50 వేల నుండి లక్షా యాభైవేల రూపాయల వరకు రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు. పశుసంవర్ధక శాఖనుండి కిసాన్ క్రెడిట్ కార్డులను ఇస్తారన్నారు. డిఆర్డీఏ నుండి శ్రీనిధి,ఉన్నతి రుణాలు,గేదెలను కొనుగోలు చేసేందుకు రుణాలను ఇస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మరియదాసు, పశువైద్యాధికారి నాగులమీరా, ఈవోఆర్డీ బాలునాయక్, పిడిసిసి బ్యాంక్ మేనేజర్, వివోఏలు పాల్గొన్నారు.

వినాయకుని లడ్డు దక్కించుకున్న టీడీపీ నేత

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హనుమంతునునిపాడు మండల పరిధిలోని హనుమంతా పురం పంచాయతీ నందు నారపల్లి గ్రామంలో టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయకుని లడ్డును వేలం పాటలో లక్ష రూపాయలకు స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు జెట్టిబోయిన వెంకటేశ్వర్లు వేలం పాటల లడ్డును కైవసం చేసుకున్నారు. గత రెండు సంవత్సరాల నుండి వరసగా వేలం పాటలో లడ్డు దక్కించున్న వెంకటేశ్వర్లను గ్రామస్తులు కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వ విఘ్నాలు తొలగి ఆ స్వామి వారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని అయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి వారిని అభినందించడం జరిగింది.

సొంత నిధులతో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వైసీపీ యువ నాయకులు భత్తుల నాగార్జునరెడ్డి తన సొంత నిధులతో పొలం కొనుగోలు చేసి నల్లగండ్ల గ్రామంలో నేడు బుధవారం ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ మరియు హెచ్ఎంపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి ఆధ్వర్యంలో పేదలకు రెండు సెంట్లు చొప్పున ఉచితంగా ఇళ్ల స్థలాలను ఎంపీపీ గాయం సావిత్రి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడుతూ ఇలాంటి మంచి పనులను ఇంకా ముందుకు తీసుకుని వెళ్లి ఇంకా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని వారు బత్తుల నాగార్జునరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మరియు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, యూత్ నాయకులు సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి మరియు తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీటీసీ నారాయణస్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద బుధవారం నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదంలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మోడీ శ్రీను,మారంరెడ్డి వెంకటరెడ్డి,కంది మహేష్, మర్రి శ్రీను,బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ అమూల్యను సన్మానించిన రజక కాలనీవాసులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలోని రజక కాలనీవాసులు ఎంపీపీ కామూరి అమూల్యని గురువారం ఘనంగా సన్మానించారు. రజక కాలనీలో రజక కాలనీవాసులు వినాయక చవితి పండుగను పురస్కరించు కొని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నేత మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి డిజె సౌండ్ సిస్టానికి దాతక వ్యవహరించారు. రమణారెడ్డికి ఎంపీపీ కామూరి అమూల్యకి రజక కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వే

విశాలాంధ్ర - నిజాంపట్నం : కూచినపూడి పీహెచ్సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను ప్రారంభించినట్లు కూచినపూడి పీహెచ్సీ సూపర్వైజర్ మురళి తెలిపారు. గురువారం దిండి, సర్రా వారిపాలెం గ్రామాల్లో కూచినపూడి పీహెచ్సీ సూపర్వైజర్ మురళి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టారు.

కనిగిరి ట్రాఫిక్ పద్మవ్యూహం

- ట్రాఫిక్ సమస్యతో కనిగిరి ప్రజలకు నరకం
- రహదారులకు ఇరువైపులా దుకాణాలు.. నిత్యం వాహనాల రద్దీ
- రోడ్లపై ఇష్టారాజ్యంగా వాహనాల రాకపోకలు
- ట్రాఫిక్ నియంత్రణ లేక తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర-కనిగిరి : ట్రాఫిక్ సమస్యతో కనిగిరి ప్రజలు నరకం చూస్తున్నారు. ప్రధాన సెంటర్లో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపిస్తుంది. జనాభా, వాహనాల రద్దీ పెరుగుతున్న రహదారి విస్తరణ జరగకపోవడంతో పాటు రోడ్లపై వాహనాలను ఇష్టారాజ్యంగా నిలపటంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రధాన సెంటర్లో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తుంది. పార్కింగ్ లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలు ఇరువైపుల ఉంచటం, ఫుట్ పాత్ మీద దుకాణాలు నిర్వహణ, గ్రానైట్ లోడుతో వస్తున్న లారీలు, వస్తువుల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లు, దుకాణాలకు సరుకులు తీసుకువచ్చే వాహనాలతో నిత్యం బిజీ బిజీగా ఉంటుంది. కళాశాలలు, పాఠశాలల విద్యార్థుల ఆటోలు స్కూల్ బస్సులతో రోజు ఎక్కడో ఏదో ప్రమాదం జరుగుతు ందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే మూడో వాహనం తప్పించడానికి వీలు లేనంత రద్దీగా గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. నిత్యం భారీ వాహనాలు రాకపోవటంతో పట్టణ పరిధిలో ఎక్కడో ఒకచోట వాహనాలు నిలిచిపోవడం సర్వసాధారణంగా మారింది. పోలీస్ సిబ్బంది తగినంతమంది ఉన్న పట్టించుకోక పోవడంతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్ల పైన ఉండే తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలను ఉంచకుండా చొరవ చూపాలని పట్టణ ప్రజలు అధికారులను పాలకులను కోరుతున్నారు. కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్, ఉప్పు రోడ్డు, చెప్పుల బజార్, ఎమ్మెస్సార్ రోడ్డు, గార్ల పేట రోడ్డు, వైయస్సార్ రోడ్డు, శ్రీనివాస మహల్, తీగలగొంది, వైయస్సార్ రోడ్ లో వాహనాల రాకపోకలకు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇకట్లు పడుతున్నారు. పామూరు బస్టాండ్, చెప్పుల బజార్లో వీధుల్లో హెూటల్లో దుకాణాల వద్ద నిలిపిన వాహనాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. చౌరస్తాల వద్ద పోలీసు లేకపోవడంతో వాహనదారులు ఇష్టారాజ్యంగా తోలుతున్నారు.

మూడు నెలల ముచ్చటగానే వన్ వే ట్రాఫిక్

కనిగిరి మున్సిపాలిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన కొత్తలో కనిగిరి పట్టణంలోని తీగలగొంది, వైయస్సార్ రోడ్డు, నాజ్ సెంటర్లో వన్ వై ట్రాఫిక్ను అప్పటి పోలీస్ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేశారు. అయితే కాలక్రమైనా అధికారులు పాలకులు సమన్వయం లోపించడంతో వన్వే ట్రాఫిక్ కాస్త మూడు నాళ్ళ ముచ్చటగానే మారింది. ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహన సదకులు ప్రజలు తీవ్ర ఇక్కడ పడుతున్నారు.

ప్రైవేటు ట్రావెల్ బస్సులతో అవస్థలు :

ప్రతిరోజు ఉదయం హైదరాబాదు చెన్నై బెంగళూరు నుంచి వచ్చే ప్రైవేటు బస్సులు పదుల సంఖ్యలో పామూరు బస్టాండ్ ప్రధాన రహదారిలోనే నిలుపుకొని ప్రయాణికులన ఎక్కించుకోవడం, దించటం చేస్తుండటంతో వాహనాల రాకపోకలు స్తంభిస్తు న్నాయి. ఉదయం పూట ట్రాఫిక్ నియంత్రణ చేసే పోలీసులు పట్టించుకోకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ ఎస్పీ, కలెక్టర్ వంటి ఉన్నతాధికారుల దృష్టికి ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉందని తీసుకుని వెళ్లిన కొన్ని రోజుల వరకు ట్రాఫిక్ నియంత్రణలో ఉందని, తర్వాత అధికారులు చేతులెత్తేసారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కనిగిరి : మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు, డ్రైవర్ల, క్లాప్ డ్రైవర్ల, ఆఫీస్ సిబ్బంది సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏఐటీయూసీ కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి అన్నారు. గురువారం సమస్యలు పరిష్కరించాలని మున్సిపాలిటీలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయకుండా,కరోనా సమయంలో తీసుకున్న కార్మికులను అప్కాస్ లో నమోదు చేసి జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పర్మినెంట్ కార్మికుల జిపిఎఫ్ ఖాతాల తీయాలని, సరెండర్ లీవుల ఎన్క్యాష్మెంట్ 2 యేండ్లు దాటినా విడుదలపై ప్రభుత్వ ంలో చలనం లేదన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు కోటయ్య, అశోక్, నాసర్, కిరణ్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దర్శిలో 'స్పందన'

విశాలాంధ్ర-దర్శి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం శుక్రవారం దర్శిలో జరుగుతుంది అని తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. అద్దంకి రోడ్డులోని శ్రీనివాస పద్మావతి కల్యాణ మండపంలో ప్రత్యేక స్పందన కార్యక్రమం జరుగుతుంది అన్నారు. జిల్లా స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు అవుతారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశంను వినియోగించు కోవాలి అని తహసీల్దార్ కోరారు.

తెలుగుభాషకు వెలుగుజాడ 'గురజాడ'

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక ఒంగోలులోని కొత్తపేట కొండయ్య బొంకు రొడ్డునందు గల శనగవరపు నిలయంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) తెలుగు సాంస్కృతిక సమితి సంయుక్త నిర్వహణలో గురజాడ అప్పారావు 161 వ జయంతి కార్యక్రమం జరిగింది. ముందుగా గురజాడ అప్పారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు డా.నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జాతీయ భావాలను గుండె నిండా నింపుకున్న నూత్నభాషా సృష్టకర్త ,నవ్యమార్గ నిర్దేశికుడు, తెలుగు భాష కీర్తి పతాక,సాంఘిక దురాచారాలను దునుమాడుతూ, కులవ్యవస్థను చీల్చి చెండాడుతూ మానవతా వాదానికి పెద్దపీట వేసిన దార్శనికుడని,తెలుగు భాషకు వెలుగు జాడ గురజాడ అప్పారావు అని పేర్కొన్నారు. ముఖ్య అతిథి శనగవరపు సుబ్బయ్య మాట్లాడుతూ కాలంతోపాటు కదులుతూ జీవితాన్ని, సమాజాన్ని నిశితంగా పరిశీలిస్తూ, భాషలోను, భావంలోను విప్లవాన్నితన రచనల్లో ప్రతిపాదించిన గొప్ప సంఘసంస్కర్త, సమీక్షకులు, ముత్యాల సరాల సృష్టికర్త అని తెలిపారు.తెలుగు సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు యు.వి. రత్నం ప్రసంగిస్తూ తెలుగు నేలను పునీతం చేయటానికి పుట్టిన మహనీయులలో గురజాడ ఒకరని, సమాజంలో పాతుకు పోయిన మూఢ విశ్వాసాలను తొలగించుటకు వర్ణవ్యవస్థను రూపుమాపేందుకు తనవంతు కృషి చేశారని కొనియాడారు. కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించే విధంగా ఎన్నటికీ మర్చిపోలేని రీతిలో వ్యవహారిక భాషకు పట్టంకట్టి,"నాది ప్రజల ఉద్యమం దాన్ని ఎవర్నో సంతోష పెట్టడానికి వదులుకోలేను "అని చెప్పిన వారు మహాకవి గురజాడ అని ఉద్ఘాటించారు. ఇంకా ఈకార్యక్రమంలో,పిన్ని వెంకటేశ్వర్లు, డా.సంతవేలూరి కోటేశ్వరరావు, ధేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాద్ ఉన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : గర్భిణీల రక్తహీనతను నియంత్రించేదుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం ఎంతో దోహదపడుతుందని ఐసీడీఎస్ బోయలపల్లి సెక్టార్ సూపర్వైజర్ కే.హేమలత అన్నారు. గురువారం యర్రగొండ పాలెం మండలంలోని కొత్త గోళ్ళవిడిపి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భవతులు, కిశోరబాలికలకు పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పూజల మూర్తెమ్మ, అంగన్వాడీ ఆయా నాగేశ్వరి, గర్భవతులు, బాలింతలు, పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన వంగడాలు పంపిణీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులు కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు వీలుగా మేలైన వంగడాలను అందించడం జరుగుతుందని కోఆర్డినేటర్ మీ చిట్టిబాబు అన్నారు. గురువారం మండలంలోని కెపి అగ్రహారం గ్రామంలో మహిళా రైతులకు రిలయన్స్ ఫౌండేషన్ మరియు సరదాస్ ఎన్జీవో సహకారంతో 30 మంది రైతులకు అగ్రికల్చర్ అసిస్టెంట్ నరేంద్ర చేతుల మీదుగా మేలైన విత్తనాలను అందించడం జరిగింది ఈ సందర్భంగా కోఆర్డినేటర్ చిట్టిబాబు మాట్లాడుతూ మహిళా రైతులు తమ ఇంటికి చుట్టుపక్కల వంగ మటక బెండ విత్తనాలను అందించడం జరుగుతుందని వీటి ద్వారా మహిళా రైతులు వ్యాపారం చేసుకుని తన కుటుంబాన్ని పోషించుకోటకు వీలు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు రైతులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షకు తరలివెళ్ళిన బీసీ నేతలు

విశాలాంధ్ర-పామూరు : ఓటమి భయంతోనే చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరమైన గంగరాజు యాదవ్ అన్నారు. అక్రమ చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరిలోని అమరావతి గ్రౌండ్లో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు గురువారం మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలం నుండి బీసీ నేతలు తరలి వెళ్లారు.

మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దర్శి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 25 26 27 తేదీలలో బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలో నిర్వహించు చున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు గురువారము విలేకరులకుతె లిపారు. ఈ మహాసభను జయప్రదం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీకూలీలు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. 25వ తేదీ సాయంత్రం మూడు గంటలకు బాపట్ల పట్నంలోని గుంటూరు రోడ్డులో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహంనుండి కూలి దండు మహా ప్రదర్శన ప్రారంభమై రథం సెంటర్లో బహిరంగ సభా స్థలివద్ద ముగుస్తుందని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి కోటం శెట్టి హనుమంతరావు, సిపిఐ నాయకులు రాచపూడి కరుణానిధి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిరుపల్లి అరుణ, సిహెచ్ భాగ్యమ్మ,దేవరకొండ రాధా తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై కుట్రపూరితముగా తప్పుడు కేసులు బనాయించి అన్యాయంగా జైలుకు పంపారని ఒంగోలు పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రాత్రి మహిళలతో కలిసి టిడిపి శ్రేణులు భారీ ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక టిడిపి కార్యాలయం నుండి ప్రధాన వీధులలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఓరుగంటి సుబ్బమ్మ, మద్దిశెట్టి రమాదేవి, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, యారవ ప్రసాదరెడ్డి, మన్నం రమణయ్య, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, కోటిరెడ్డి, పువ్వాడి రామారావు, ముబీన మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ట్యాప్ కనెక్షన్లు ఏమయ్యాయి..?

పెత్తందారులకే కుళాయి కనెక్షన్లు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో కొత్తగా ట్యాప్ కనెన్లు మంజూరుపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో ఏళ్ల తరబడి కొత్త కుళాయి కనెక్షన్ కోసం ఎదురు చూస్తున్నవారు అనేక మంది ఉన్నారు. పంచాయతీకి కొత్త కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకొని తమ వంతు ప్రకారం కుళాయి బిగిస్తారని వారు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే పంచాయతీకి జలజీవన్ మిషన్ ద్వారా 100 కనెక్షన్లు మంజూరయ్యాయి. వీటిలో ఇప్పటి వరకు 53 పేర్లు అప్రూవ్ అయినట్లు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు నివేదికలు అందాయి. ఆ మేరకు ఒకరు మినహా మిగిలిన 52 మందికి కొత్తగా ఉచితంగా కుళాయి కనెక్షన్ ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఇక్కడ కుళాయిలు మంజూరైన వారికి దాదాపు అందరికి ఇప్పటికే కనెక్షన్ ఉంది. ఇది కాదనట్లు డబుల్ ఎంట్రీలు కూడా ఉన్నాయి. అంటే ఉన్న వారికే కొత్తగా కుళాయి మంజూరు చేశారన్నమాట. మొత్తంగా అర్హులు కాకుండా అనర్హులకే కొత్త కనెక్షన్లు ఇచ్చినట్లు చూపారు. వీరు కూడా కేవలం అధికార పార్టీ నాయకులే ఉండడం గమ నార్హం. అంటే జలజీవన్ మిషన్ ద్వారా పేదల గొంతు తడపాల్సిన నీరు, పెత్తనదారులు సంపులను దాటి బయట పడలేక పోయింది.

పేదలకు మరోసారి ఎదురుచూపే

ప్రస్తుతం వచ్చిన కొత్త కనెక్షన్లకు పేదలే అసలైన అర్హులు. వీరికి మాత్రం ఎదురు చూపులు తప్పడం లేదు. ఈ గ్రామంలో కొత్తగా కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలంటే బ్లాక్ లో రూ.18 వేలకు అమ్ముకున్న ఘటనలు కూడా ఉన్నాయి. అలాంటి తరుణంగా ప్రభుత్వం ఇస్తున్న కుళాయిలు కూడా అధికారపార్టీ నేతలకే వెళ్లడంతో సామాన్యులు ఏమి చేయాలో పాలుపోలేని పరిస్థితిలో ఉన్నారు.

చంద్రబాబుకు అండగా బీసీలు

విశాలాంధ్ర-కనిగిరి : చంద్రబాబు అక్రమ అరెస్టుపై చేపడుతున్న నిరసనలు రోజు రోజుకు తీవ్రతరం చేస్తున్నారు. కనిగిరిలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహారదీక్ష కొనసాగుతున్నాయి. గురువారం 9వ రోజు టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలో బీసీ నాయకులు పాల్గొన్నారు. బీసీ వర్గానికి చెందిన పలు కుల వృత్తుల పరికరాలను దీక్ష శిబిరం ఎదుట ప్రదర్శించి చంద్రబాబుకు అండగా ఉన్నాం అంటూ వినూత్నమైన రీతిలో నిరసన తెలియజేశారు. నాయీ బ్రాహ్మణులు డోలు, సన్నాయి వాయిద్యాల వాయిస్తూ మేము సైతం బాబుతో అంటూ నినాదాలు చేస్తూ నిరసన చేశారు. చంద్రబాబును అరెస్టు చేస్తే టీడీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేయవచ్చుననే పిచ్చి భ్రమతో చంద్రబాబును జగన్ అరెస్టు చేయించి తప్పు చేశాడని ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆ తప్పుకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఎదురైందని అన్నారు. ఇందుకు దేశ విదేశాల్లో చంద్రబాబుకు లభిస్తున్న మద్దతే నిదర్శనం అని ఉదహరించారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు న్యాయం జరిగేంత వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షా కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మోరబోయిన గంగరాజు యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కసుమూరి మౌలాలి, టౌన్ బీసీ సెల్ అధ్యక్షుడు చింతలపూడి తిరుపాలు, మండల పార్టీ అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు యాదవ్, వీర నరసింహ స్వామి, పాలూరి సత్యం, నారాయణ, యారగొర్ల రమేష్, కెవిఎస్ గౌడ్, హరికొండ ప్రసాద్, బత్తుల సత్యనారాయణ, దాసరి మాలకొండయ్య, దేగా నాగరాజు, బాల నారాయణ, బందారు వెంకస్టస్, వేమూరి బ్రహ్మయ్య, పిన్నిగ బాల కోటయ్య, గంజికొండ శ్రీను, చిలకపాటి లక్ష్మయ్య, చెరుకూరి కాశయ్య, కాసుల శ్రీరాములు యాదవ్, కారుమంచి బాల మదార్, గడ్డం బారా ఇమామ్, హరికృష్ణ, టౌన్ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, హనుమంతునిపాడు పాడు మండల పార్టీ అధ్యక్షుడు ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ గేట్లకు మరమ్మతులు చేయించాలి

– సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : వరద ఉధృతికి కొట్టుకుపోయిన గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు వెంటనే మరమ్మతులు చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ ఒంగోలు నగర సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఒంగోలు నగర కార్పోరేషన్ అసిస్టెంట్ కమిషనర్కు సిపిఐ ఒంగోలు నగర సమితి బృందం వినతి పత్రం అందజేశారు. సీపీఐ ఒంగోలు నగర సమితి కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు పూర్తయి ఇప్పటికి 4 సంవత్సరాలు నిండినప్పటికి సంపూర్ణంగా నిర్మాణం పూర్తి చేయని కారణంగా ఆయకట్టు భూములకు కాలువల ద్వారా సాగునీరు సరఫరాల లేక, అలాగే గుండ్లకమ్మకు అనుసంధానంగా ఒంగోలు పట్టణానికి తాగునీరు సరఫరా జరగటంలేదన్నారు. అంతే కాకుండా నూతనంగా నగరానికి తాగునీరు వచ్చే పైపులైన్ ప్రారభించినా కూడా నీరు వచ్చే ఆశలు సన్నగిల్లుతున్నాయన్నారు. ఇదే విధంగా ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులు, నిర్వాసితుల సమస్యలు నేటికి పరిష్కారం కాలేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి రూ.647 కోట్లు వెచ్చించి నిర్మించినా ప్రాజెక్టు నిరుపయోగంగా ఉందన్నారు. 10 నెలల క్రితం కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహించిన వరద తాకిడికి ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయినా నీరు పారుదల శాక గాని, ఉన్నతాధికారులు గాని, జిల్లా కలెక్టర్గాని దీనిపై దృష్టిపెట్టకపోవటం వలన 10 నెలలుగా పడుతున్న వర్షపు నీరంతా సముద్రం పాలవుతుందన్నారు. రానున్న కాలంలో ఒంగోలు నగర వాసుల తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని ఒంగోలు నగర కార్పోరేషన్ అధికారులు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను వెంటనే పరిస్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు, ఎస్డి సర్దార్, బాదూరి హరికృష్ణ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ సెలక్షన్‌లు

విశాలాంధ్ర-మార్కాపురం : సెప్టెంబర్ 25, 26, 27 తేదీలలో మార్కాపురం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఎస్‌జిఎఫ్ సెలక్షన్స్ నియోజకవర్గ స్థాయిలో జరగనున్నాయని హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయిని(పి డి) నియోజకవర్గ కోఆర్డినేటర్ మద్దిన జాహ్నవి ప్రియ అన్నారు. అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు ఈ ఎంపికలు జరుగుతాయని, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మరియు ఫిజికల్ డైరెక్టర్లు పిఈటీలు పాల్గొన నున్నారని ఆమె తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నంత పాఠశాలలో జరిగిన పిడి, పిఈటీల సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు అన్నారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు మంత్రు నాయక్, రమణయ్య, లక్ష్మీనారాయణ, రమేష్, శ్రీనివాసులు, బాబురావు శ్యామల ఉమా కృష్ణ పాల్గొన్నారు.

15 మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 15 మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు వైద్యాధికారి ఎస్పీ బాలయ్య తెలిపారు. కొనకనమిట్ల మండలంతో పాటు పొదిలి దొనకొండ హనుమంతనపాడు కనిగిరి మరిపూడి తదితర మండలాల నుంచి వచ్చిన మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశామన్నారు ప్రభుత్వం వారి అందిస్తున్న పారితోష్కాన్ని త్వరలో వారు బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ స్టాఫ్ నర్సులు పద్మ వెంకటేశ్వర్లువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదు శాతం పెంచాలి

విశాలాంధ్ర-టంగుటూరు : విద్యార్థుల నమోదు పెంచాలని టంగుటూరు ఎంఈఓ-2 తన్నీరు బాలాజీ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం ఆయన మండలంలోని వెంకటాయపాలెంలోని ట్రైబల్ వెల్ఫేర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు మండల పరిషత్ పాఠశాలలను సందర్శించారు. ఆయన ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళిక లు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, బోధనోప కరణాలు, విద్యార్థుల సామర్థ్యాలను తనిఖీ చేసారు. విద్యార్థులు 90 శాతం చదవడం, వ్రాయడం, గణిత సామర్థ్యాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సమయ పాలన, మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థుల100 శాతం హాజరు కావడం చూచి సంతృప్తి చెందాడు. ట్రైబల్ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించాలన్నారు.

వినాయక పూజల్లో 'చింతలచెరువు'

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి గురువారం పట్టణంలోని పలు వినాయక మండపాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో వైసిపి మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, వివేక విద్యా సంస్థ కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, ముడియం అనంతరెడ్డి, అంబటి కొండారెడ్డి, అన్నూరు సత్యంరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూల గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉపాధ్యాయురాలుగా పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దడంలో పున్నమ్మ మేడం చక్కగా పనిచేశారని వీరికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు రావడం చాలా సంతోష దాయకమని సిఎస్ పురం వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఉప్పలపాడు ఉపాధ్యాయురాలు డి పున్నమ్మకి గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ మేడం పాఠశాలలో చక్కగా పనిచేశారని మేడమ్‌కి అవార్డు రావడం చాలా సంతోషమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు రత్నారెడ్డి, బుడేసా, సిద్దు వెంకటరెడ్డి, గిద్దా చిన మాల కొండయ్య, సూర్య నారాయణరెడ్డి, శివారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కమ్మనేతి వెంకటేశ్వర్లు, జె యస్ ఆనంద్ బాబు, ఎం.రామయ్య, ఖాజా రహమతుల్లా, యల్ ఆంతోని, ఎలికా శీను తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి గర్వించే మహనీయుడు 'గురజాడ'

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి బహుముఖ సాహితీవేత్త, అభ్యుదయ కవి గురజాడ అప్పారావు అని రాష్ట్ర రాష్ట్ర జన విజ్ఞాన వేదిక నాయకులు పి.స్వరూప రెడ్డి అన్నారు. గురజాడ అప్పారావు జయంతి వేడుకలను జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక సూర్య విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి పి.స్వరూప రెడ్డి మాట్లాడుతూ గురజాడ తన చుట్టూ ఉన్న ప్రపంచము ఎటు పోతుందో గమనించి శత వసంతాల దేశభక్తి గీతాన్ని రాసిన తొలి మేధావి గురజాడ అన్నారు. ఈ దేశభక్తి గీతాన్ని భారతీయ భాషలు అన్నింటిలోకి అనువదించి, ప్రజల్లోకి వ్యాపింప చేయడమే మనము ఆయనకిచ్చే నివాళి అన్నారు.

అంతా అవినీతే...!

- ఉప్పుగుండూరు పంచాయతీలో తారాస్థాయిలో చేతివాటం
- ప్రతి పనిలో అవినీతి లెక్కలు..!

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : అడవి పండింది కాకులు తిన్నాయి అన్న చందంగా ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీలో అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై ప్రజాధనాన్ని నిలువునా దోచేశారు. ప్రతి పనిలో అవినీతి లెక్కలు చూపించి వారి ఇష్టారాజ్యంగా దండుకున్నారు. అడిగే వారు లేరన్నట్లు పెద్ద ఎత్తున అవినీతికి తెర లేపారు. ప్రజాధనాన్ని దోచుకోవడం కోసం అప్పటికప్పుడు పనులు సృష్టించి లక్షల్లో పంచుకు తిన్నారు. అదే విషయాన్ని ఈ నెల 19న జరిగిన పంచాయతీ సర్వసభ్య సమావేశంలో పలువురు వార్డు సభ్యులు అధికారులను నిలదీయడంతో అవినీతి బాగోతంపై ఎలాంటి సమాధానం రాకపోవడంతో వస్తున్న ఆరోపణలకు బలం చేకూరటంతో అటు పాలకవర్గం ఇటు గ్రామ ప్రజలు సైతం నివ్వెర పోయారు. వివరాల్లోకెళితే అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీ ఉప్పుగుండూరు గతంలో నూరు శాతం పన్నులు వసూలు చేసి ఆ నగదు నువ్వ సక్రమంగా ట్రెజరీకి జమ చేసి ఉత్తమ పంచాయతీగా ఐదుసార్లు అవార్డులను సైతం అందుకుంది. గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా వచ్చే ఆదాయం,వ్యాపార సముదాయాల ద్వారా వచ్చే ఆదాయం తో పాటు ఇతరత్రా వచ్చే ఆదాయాలను ఎప్పటికప్పుడు పంచాయతీ అధికారులు ట్రెజరీకు జమ చేయాల్సి ఉంటుంది. వాటితోపాటు గ్రామపంచాయతీకి ప్రభుత్వం నుండి వచ్చే వివిధ రకాల నిధులను గ్రామపంచాయతీ వినియోగించి లెక్కలు చూపాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ ఏడాది నుండి ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన శ్రీరామ్ మూర్తి ఆయా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకుండా ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై అవినీతికి తెరలేపాడన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఎప్పటికప్పుడు పంచాయతీకి వచ్చే ఆదాయం జమా ఖర్చులను సక్రమంగా లెక్క చెప్పాల్సి ఉండగా ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై ప్రజాధనాన్ని దోచుకున్నాడు. అవినీతికి తెరలేపిన అధికారి వారికి తోడు ప్రజాప్రతినిధులు గ్రామంలో అప్పటికప్పుడు పనులను సృష్టించుకుని నకిలీ బిల్లులను సృష్టించి పది శాతం ఖర్చుపెట్టి 90 శాతం ప్రజల సొమ్మును దిగ మింగినట్లు అనేక మార్లు ప్రజలు ఆరోపణలు చేయడం జరిగింది. అనంతరం సంబంధిత అధికారులు చెప్పిన సమాధానాలు విస్మయానికి గురయ్యాలా ఉన్నాయని వార్డు సభ్యులు ఆరోపించారు. బ్లీచింగ్ కొనేందుకు, జంగిల్ క్లియరెన్స్ లాంటి పనులకు చేసింది గోరంత లెక్క చూపింది కొండంతగా వారి ఇష్టారాజ్యంగా దొంగ లెక్కలు చూపించి లక్షల్లో దిగమింగినట్లు వార్డు సభ్యులు గుర్తించారు. వారి ఆరోపణలకు బలం చేకూరే విధంగా సాక్షాత్తు పంచాయతీ సర్పంచ్ దేవరకొండ జయమ్మ ఉప్పుగుండూరు గ్రామపంచాయతీలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని గతంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయటం కలకలం రేగింది. దీంతో ఉన్నతాధికారులు డీఎల్ పి ఓ పద్మావతికి విచారణా ధికారిగా బాధ్యతలు అప్పగించారు. నాలుగు రోజులు తూతు మంత్రంగా డిఎల్‌పిఓ పద్మావతి విచారణ చేస్తున్నట్లు గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించి రికార్డులను తన వెంటబెట్టుకొని వెళ్లారు. ఇప్పటికీ పది రోజులు గడుస్తున్న ఇంతవరకు విచారణ ఏ మాత్రం ముందుకు సాగకుపోవడంతో గ్రామస్తుల్లో అనుమానాలు మరింత బలం చేకూరింది. ఓ దశలో విచారణ అధికారి తీరుపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు స్పందన కార్యక్రమానికి గ్రామస్తులు వెళ్ళగా కలెక్టర్ దినేష్ కుమార్ సెలవులో ఉండటంతో వెనుతిరిగి వచ్చారు .డిఎల్ పి ఓ పద్మావతి అవినీతికి పాల్పడిన వారికి మద్దతుగా విచారణను ముందుకు సాగనివ్వకుండా కాలయాపన చేస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఈనెల 19 న జరిగిన గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశంలో పలువురు వార్డు సభ్యులు పంచాయతీలో జరిగిన అవినీతిపై విచారణ వివరాలను అడుగగా అధికారుల నుండి ఏమాత్రం స్పందన లేక పోవడంతో పంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. దీంతో వారు సమాచార హక్కు చట్టం కింద వివరాలను సైతం కోరారు.

వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

ముత్తుముల అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. చంద్రబాబు అక్రమ రిమాండ్‌ను ఖండిస్తూ గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు 9వ రోజు రిలే నిరాహార దీక్షలను కొనసాగించారు. నిరసన దీక్షలో పాల్గొన్న వారికి ఆయన సంఘీభావం తెలియచేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేతను అక్రమ అరెస్ట్ చేసి రాష్ట్రంలో అలజడి సృష్టించాలని జగన్ ప్రభుత్వం కుట్ర పన్నిందని జగన్ చేస్తున్న దౌర్జన్యాలకు తెలుగుదేశం కార్యకర్తలు ఎవరు బయపడరని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టె రోజులు దగ్గర పడ్డాయన్నారు. చంద్రబాబు న్యాయ స్థానంలో న్యాయం జరుగుతుందనే విశ్వాసం ఉందన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి,ఉపాధ్యక్షులు షేక్ షేక్షా వలి, ప్రధాన కార్యదర్శి దూదేకుల నరసింహులు, తిమ్మాపురం సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, కొమ్మునూరు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, పెద్ద మౌలాలి, ఖాసీంవలి, దాసరి విజయరాజు,మండ్ల రంగనాయకులు,కాయల సుబ్బారావు, వెంకటేశ్వర్లు, కంచర్ల కిరణ్, ఖాదర్ బాషా, బద్రి గోపాల్‌రెడ్డి, కంకర వెంకటరెడ్డి, తోటకూరి ప్రభాకర్,ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య,గోనుగుంట్ల వెంకటసుబ్బయ్య,మునయ, తోటకూరి ప్రభాకర్, నాగిరెడ్డి, కోటిరెడ్డి, శ్రీనివాస నాయక్, భూపాల్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధికి నైపుణ్యతే ఆధారం : జి.మనోహర్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : విద్యార్థులు విద్యతో పాటుగా నైపుణ్యాలను నేర్వడం ఎంతో అవసరమని అంతర్జాతీయ స్థాయి సంస్థలు. నైపుణ్యాలనే ప్రాథమికంగా పరిగణలోకి తీసుకొని ఉద్యోగ అవకాశాలను అందించడం జరుగుతుందని స్కిల్ ట్రెనింగ్ ఆర్గనైజేషన్, నంద్యాల టీమ్ మెంటర్ జి మనోహర్ అన్నారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ అండ్ ట్రెనింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఉదయం మరియు మధ్యాహ్నం డిగ్రీ మొదటి, రెండవ మరియు మూడవ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన పరస్పర అవగాహన కార్యక్రమంలో నైపుణ్యాలు వాటిని అలవరచుకునే మార్గాలపై విశ్లేషణాత్మకమైన వివరణ అందించారు. జి. మనోహర్ మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడంలోనూ తిరిగి వారి జీవితంలో భాగంగా అమలుపరచడంలోనూ ఏవిధమైన నైపుణ్యత కావాలో సవివరంగా తెలిపారు. వివిధ రకాలైన స్పీర్ మరియు ఆక్టివ్ లెర్నింగ్ టెక్నిక్స్ను విద్యార్థులతో కలసి చేస్తూ చేయిస్తూ వారికి నేర్పించారు. బహుళజాతి సంస్థలైన విప్రో, టి.సి.యస్, ఇన్ఫోసిస్ వంటి వాటిలో ఉద్యోగం సాధించాలంటే డిగ్రీ మొదటి సంవత్సరం నుండే విద్యార్థులు ఈ తరహా నైపుణ్యాలను నేర్చుకుని ప్రతి నిత్యం సాధన చేయడం ద్వారా తప్పకుండా విజయం సాధి స్తారని మనోహర్ ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. కళాశాల క్యాంపస్ రిక్రూట్మెంట్ మరియు ట్రెనింగ్ విభాగం సమన్వయకర్త కె.పవన్ కుమార్ మాట్లాడుతూ రెండురోజుల పాటు నిర్వహించే ఈ నైపుణ్య శిక్షణా తరగతులను విద్యార్థులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని త్వరలో టి.సి. యస్ సంస్థ నిర్వహించే వ్రాత పరీక్షలో విజయం సాధించాలని కోరారు. ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్ కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ యమ్. శేషుకుమార్, క్యాంపస్ రిక్రూట్మెంట్ మరియు ట్రెనింగ్ కో ఆర్డినేటర్ కె.పవన్ కుమార్, తెలుగుశాఖ విభాగాధిపతులు డి.వినోద్, అకడమిక్ ఇన్చార్జి డాక్టర్ వి.ఆర్. ప్రసాద్, గణిత అధ్యాపకులు డి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళలది ప్రధానపాత్ర

మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : గత 30 సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న ఏ రాజకీయ పార్టీ సాధించని విజయాన్ని పార్లమెంట్లో ప్రధాని మోడీ సాధించారని, మహిళా సాధి కారతకు ప్రధాని ఎన్నో పథకాలను రూపొందించి, స్కీములను ఏర్పాటు చేసి దేశంలోని మహిళా మూర్తులకు ఎనలేని సేవ చేస్తున్నారని వానిలో భాగంగా ఈనాడు నూతన పార్లమెంట్ భవనంలో తొలిసారి ప్రవేశపెట్టిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్ అత్యంత అధిక సభ్యుల ఆమోదంతో పాస్ కావడం మోదీ అద్వితీయ మేధో సంపత్తికి నిదర్శనం అని మాజీ శాసనసభ్యులు బిజెపి సీనియర్ నాయకులు దారా సాంబయ్య పేర్కొన్నారు. గురువారం మంగమూరు డొంక లోని తమ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దారా సాంబయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పార్లమెంట్లో ఆమోదం చెందించుకోలేని ప్రతి ఒక్కరు మహిళా బిల్లు మాదని చెప్పుకోవడం సిగ్గుచేటైన విషయం అన్నారు. ఒక పక్క దేశంలో కాంగ్రెస్ మరోపక్క తెలంగాణలోని బిఆర్ఎస్ నాయకులు మా పోరాటపటిమతో మహిళా బిల్ పెట్టడం జరిగిందని వొట్టి గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కచ్చితంగా రాబోవు ఎన్నికల్లో కేంద్రంలో మరోమారు బిజెపి ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఇంచార్జ్ పునుగుల రవిశంకర్, ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గం శ్రీని వాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోరంకి శ్రీనివాసరావు, శివాజీ యాదవ్, భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా మహిళా మోర్చా జిల్లా ఇంచార్జ్ తిగల సత్యవతి, జిల్లా ఉపాధ్యక్షురాలు జజ్జర కృష్ణవేణి, జిల్లా కార్యదర్శి జువ్విగుంట కోటేశ్వరి,జిల్లా కార్యదర్శి బసనేపల్లి రాజశేఖర్ యువమోర్చ నాయకులు దామోదర్, భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా మీడియా ఇంచార్జ్ ధనిశెట్టి రామునాయుడు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

విశాలాంధ్ర-ఒంగోలు : చదువుకి పేదరిక అడ్డు కాకూడదని విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు విద్య పట్ల ఇష్టం ఏర్పరచుకొని తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని ప్రముఖ వైద్యులు,శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ చేపల శాంతి కుమారి. డాక్టర్ చాపల వంశీకృష్ణ పేర్కొన్నారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఒంగోలు పివిఆర్ గర్ల్స్ హై స్కూల్లో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బంకా లక్ష్మీ ప్రసన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలుగా డాక్టర్ చాపల శాంతి కుమారి. డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని ప్రసంగించారు. కొత్తపట్నం, పల్లెపాలెం ఒంగోలు ప్రభుత్వ పాఠశాలల్లో గత కొన్నేళ్లుగా విద్యార్థులకు విద్యకు ఉపయోగపడే విధంగా ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్టు వారు తెలిపారు. ఇందులో భాగంగా ఒంగోలు పివిఆర్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. సిటిజన్ ఫోరమ్ అధ్యక్షులు కొల్లా మధు తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

కక్ష సాధింపుతోనే చంద్రబాబుపై కేసులు

- మాజీ ఎమెల్యే పాపారావు

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై కక్ష్య సాధింపు తోనే అక్రమ కేసులు ను జగన్ పెట్టిస్తున్నారని మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. చంద్రబాబుకు తోడుగా ఒక నియంత పాలన పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలు ను మాజీ ఎమెల్యే ప్రారంభించారు. అక్రమ అరెస్ట్‌కు నిరసనగా గురువారం ఎస్‌సి, మైనారిటీ సెల్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి దీక్ష లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమెల్యే మాట్లాడుతూ స్కిల్ డెవలప్ మెంట్ కేసు లో అక్రమంగా కేసు పెట్టి జైలు కు పంపిన జగన్‌రెడ్డి, కక్ష సాధింపులో భాగంగా ఎపి ఫ్యాబెర్ నెట్ పిటి వారెంట్ ఎ. సి. బి కోర్టు లో దాఖాలు చేయడం, ఇన్నర్ రింగ్ రోడ్డులో పిటి వారెంట్ వేయడం కక్ష సాధింపు లో భాగమేనని అన్నారు. ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, ఓబుల్ రెడ్డి, ఎస్.సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి తెల్లయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి స్టీఫెన్, మైనారిటీ కార్యదర్శి షేక్ కాలేషా వలి, నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మీరా మొహిద్దీన్, పార్ల మెంట్ అధికార ప్రతినిధి వరగని పౌల్, ఎస్.సి నాయకులు జిని గురవయ్య, పరిశుద్ధ రావు, కొమ్మతోటి సుబ్బయ్య, మాజీ యంపిపి మందలపు వెంకటరావు, శోభరాణి, శాగం కొండ రెడ్డి, సందు రామయ్య, క్లస్టర్ ఇంచార్జ్ నారపు శెట్టి మధు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పుల్లల చెరువు చిన్న తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని పూజల్లో..నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని సందుగడ్డ వద్ద వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం వద్ద మండలంలోని వైసీపీ, టీడీపీ, బీజేపీ నాయకులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులకు కమిటీ వారు స్వాగతం పలికి గణపతి కండువాలతో సన్మానించి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు ఇండ్ల వెంకటసత్యం, పామూరు ఎంపీటీసీ-2 ఆకుపాటి వెంకటేష్, ఆకుపాటి రమణయ్య, టీడీపీ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధె హేమసుందరం, బొబ్బూరి రమేష్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీవారు తీర్థప్రసాదాలు అందజేశారు.

సిమెంటు రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరి వారిపల్లి పంచాయితీలో గురువారం స్థానిక సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి కొబ్బరికాయకొట్టి సిమెంటు రోడ్డుకు భూమిపూజ చేశారు. సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి మాట్లాడుతూ అయ్యలూరి వారిపల్లి పంచాయితీ అభివృద్ధిలో భాగంగా సుమారు 15 లక్షల అంచనాలతో సిమెంటు రోడ్డు నిర్మిస్తున్నట్లు అన్నారు. పంచాయితీలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో పెద్దిరెడ్డి చిన్న ఓబులరెడ్డి, గంట తిరు మలరెడ్డి, గంట కొండారెడ్డి, ఎం రమణారెడ్డి, యు తిరుపతిరెడ్డి, రామిరెడ్డి, పి.రమణారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

భైరవకోనను సందర్శించిన 'చింతల చెరువు'

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పర్యాటక కేంద్రమైన భైరవకోనను రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్ గురువారం భైరవకోనను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా చింతల చెరువు సత్య నారాయణరెడ్డి భైరవకోనలో ఉన్న జలపాతాన్ని సందర్శించి అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ సిద్దు రమణారెడ్డి, సోదరుడు సిద్దు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు వారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం అర్చకులు చింతల చెరువు సత్యనారాయణరెడ్డి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సిద్దు వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గం పాఠశాల స్థాయి ఆటల పోటీలు గురువారం కంచర్ల వారిపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం ప్రారంభమయ్యాయి. క్రీడ పోటీలను జెడ్పిటిసి కస్తూరి రెడ్డి ప్రారంభించగా బాల, బాలికల క్రీడా జట్ల ఎంపిక ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆరు మండలాల నుండి వాలీబాల్, కోకో, కబడ్డీ ,బాల్ బ్యాడ్మింటన్, షటిల్, బ్యాడ్మింటన్ ,టెన్నికాయిట్ ,యోగ, త్రోబాల్ అథ్లెటిక్స్ నందు అండర్ 14, అండర్ 17 బాల బాలికలు సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 22న ఖోఖో, త్రో బాల్, టెన్నికాయిట్, యోగ 23న అథ్లెటిక్స్ జరుగుతాయని కోఆర్డినేటర్ బోసం కాశీ విశ్వనాథ్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతు రమణారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మితికల్లా శివన్నారాయణ, కనిగిరి ఎంఈఓ యు వి నారాయణ రెడ్డి, వెలిగండ్ల ఎంఈఓ దేవిరెడ్డి రామిరెడ్డి, పీసీ పల్లి ఎంఈఓ రాచకండ్ల శ్రీనివాసులు, గురువాజిపేట సర్పంచ్ రవి, లింగారెడ్డి పల్లి సర్పంచ్ చలంకూరి నాగార్జున, కనిగిరి నియోజకవర్గంలోని పీడీ, పిఈటిలు పాల్గొన్నారు.

కంచర్లవారిపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు లోని గురువాజిపేట సెక్టార్ కంచర్లవారిపల్లి అంగన్వాడీ కేంద్రం గురువారం పౌష్టికాహార మహోత్సవాలలో జరిగాయి. అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు ,పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత అంగన్వాడీ కేంద్రంలో వైఎస్ఆర్ కిడ్స్, గుడ్లు, పాలు,ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలతో" లోగో"ను ప్రదర్శించారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని, రక్తహీనతను అధిగమించేందుకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సాంప్రదాయకంగా తక్కువ ఖర్చులో లభ్యమయ్యే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు ధాన్యాలలో అధికంగా ఐరన్, ప్రోటీన్లు, ఉంటాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ కిడ్స్ లోని రాగి, సజ్జ,జొన్న, గోధుమపిండి ,బెల్లము ,ఎండు ఖర్జూరాలు, గుడ్లు, పాలు, బాలామృతంలో ఉండే కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు ,కొవ్వులు, పొటాషియం కాల్షియం, మెగ్నీషియం ,ఐరన్, విటమిన్లు మొదలగు పోషకాలు ఉంటాయని వాటిని గూర్చి వివరించారు. పరిసరాలు, ఇల్లు శుభ్రంగా ఉంచుకోవాలని, పచ్చదనం కొరకు మొక్కలు నాటుకోవాలని వాటి వలన కూడా ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కళ్యాణి ,శైలజ, రాణమ్మ, ధనలక్ష్మి, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేద మహిళకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి కాస్మోపాలిటన్ క్లబ్‌లో పనిచేస్తున్న స్వీపర్ గురవమ్మ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.క్లబ్ సభ్యులు ఆర్థిక సహకారంతో రూ.50 వేలు నగదును గురువారం గురవమ్మకు అందజేశారు. క్లబ్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి సహాయపడిన క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ చైర్మన్ ముత్యాల శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,, కోశాధికారి అల్లూరి సత్యనారాయణ, సభ్యులు సుబ్బారెడ్డి, నరసింహారావు, కోచ్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో 'దారపనేని'

విశాలాంధ్ర-పామూరు : విజయవాడ శ్రీనగర్ కాలనీ రెండవ లైన్లో గణేష్ విగ్రహానికి గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ దారపనేని ని దుశాలవతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నూతంగి నరసింహారావు, నూతంగి లక్ష్మీ నారాయణ, దేవరపు మాల్యాద్రి, గుర్రం రామసుబ్బారావు, గద్దం శ్రీనివాసరావు, కంచర్ల కొండలరావు, సింగి వెంకటేశ్వరరావు, కోట నారాయణ, జంపాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆకుపాటి నివాసం వద్ద గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పామూరు : పట్టణ రెండవ ప్రాదేశిక సభ్యులు ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి గురువారం వైసీపీ మండల కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మండల ప్రజలకి శుభాకాంక్షలు తెలియజేశారు. మధ్యాహ్నం గాడి మహేంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్టర్ ఆకుపాటి రమణయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఈవోపీఆర్డి కేవీఎల్ శ్రీనివాసరావు, గట్ల విజయభాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య,కుర్ర నాగరాజు యాదవ్, గంధం మల్లికార్జున, ఇండ్ల నరసింహారావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

విశాలాంధ్ర-కనిగిరి : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని దర్శి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. గురువారం వాహనాలను తనిఖీ చేసి ఫైన్ వేశారు. వాహనాలు డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సీట్ బెల్ట్ తప్పకుండా వాడాలని చట్టం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించకుండా ట్రాఫిక్ వారికి సహకరించాలన్నారు. వగ్గంపల్లి టోల్గేట్ వద్ద స్పీడ్ గన్స్ ఉపయోగించి ఓవర్ స్పీడ్ తో వెళుతున్న 40 వాహనాలకు అపరాధ రుసుం విధించారు. మోటార్ వెహికల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.